క్లుప్తంగా

ప్రజలకు దసరా శుభాకాంక్షలు

సింగరాయకొండ: నీతివంతమైన పాలన అందిస్తూ పేదలకు అండగా నిలుస్తూ వారి భవిష్యత్‌కు భరోసా కల్పిస్తున్న సీఎం వైఎస్‌ జగన్, నియోజకవర్గ ప్రజలకు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో దసరా పండగ నిర్వహించుకుని దుర్గాదేవి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు.

కందుకూరు: నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ వేడుకను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదే విధంగా ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు కూడా విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. నవరాత్రి ప్రతి ఒక్కరి జీవితంలో ఈ పండుగ వెలుగు నింపాలని ఆకాంక్షించారు.

ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

కనిగిరి రూరల్: నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే, ఎన్జీ రంగా వర్సిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్‌ యాదవ్‌ దసరా శుభాకాంక్షలు తెలిపారు. విజయ దశమి పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలన్నారు. అమ్మవారి ఆశీస్సులు, అనుగ్రహంతో ప్రతి ఇంటా సుఖ సంతోషాలు విరజిల్లాలని, అందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రతి పనిలో విజయం చేకూరాలని ఆకాంక్షించారు. అదే విధంగా పీడీసీసీ బ్యాంకు చైర్మన్‌ వైఎం ప్రసాద్‌రెడ్డి కూడా విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు.

ఉచితంగా మందులు పంపిణీ


మందులు అందజేస్తున్న దాత శ్రీనివాసరావు

పొన్నలూరు: స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో గ్రామానికి చెందిన దాత వెలగపూడి శ్రీనివాసరావు ఆదివారం 30 మంది రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. దాత మాట్లాడుతూ.. గ్రామంలోని పేదలకు వైద్య పరీక్షలు చేయించి కావాల్సిన మందులు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. అవసరమైన వారికి తన సొంత ఖర్చులతో శస్త్రచికిత్సలు కూడా చేయిస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీ శేషారెడ్డి, బండారు బసవయ్య పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు సమష్టిగా ఉండాలి


సమావేశంలో ముదిరాజ్‌ సంఘ నాయకులు

కనిగిరి రూరల్: ముదిరాజ్‌లంతా సమష్టిగా ఉండాలని ముదిరాజ్‌ మహాసభ రాష్ట్ర కార్యదర్శి విజయరామరాజు అన్నారు. స్థానిక గార్లపేట రోడ్డులోని కార్యాలయంలో ఆదివారం ముదిరాజ్‌ మహాసభ ఐక్యవేదిక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్‌ సంఘ సీనియర్‌ నాయకులు ఇండ్లా కోటేశ్వరరావు, సంఘ జిల్లా మాజీ అధ్యక్షుడు ఈర్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో నూతన కమిటీల ఏర్పాటు, భవిష్యత్‌ కార్యచరణ ప్రణాళికా తదితర అంశాలపై దిశ, నిర్దేశం చేశారు. కార్తీక మాసంలో ముదిరాజ్‌ మహాసభ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధనను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అనంతరం సీనియర్‌ నాయకులను సన్మానించారు. కార్యక్రమంలో సంఘ నియోజకవర్గ నాయకులు ఈర్ల పెద గురవయ్య, ఇండ్లా నరసయ్య, మాసిపల్లి రామయ్య, ఇండ్లా రాయుడు, గువ్వల రాజు, పుట్టా రమేష్, వీర్ల కిషోర్, ఈర్ల రామకృష్ణా, వేల్పుల గుర్రప్పడు పాల్గొన్నారు.

దుర్గమ్మా..కరుణించమ్మా..!


భైరవకోనలో త్రిముఖదుర్గాదేవి ఆలయ పూజల్లో పాల్గొన్న ఈఓ, చైర్మన్


భైరవకోనలో చండీహోమం


సీఎస్‌పురంలో శాకంబరీ దేవిగా కామాక్షిమాత..


సీఎస్‌పురంలో మహిషాసురమర్దినిగా...


నందనమారెళ్లలో దుర్గాదేవి అలంకరణలో


వెంకటేశ్వర స్వామి ఆలయంలో దుర్గాదేవిగా..

సీఎస్‌పురం (పామూరు): దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన మండలంలోని భైరవకోనలో ఆదివారం 8వ రోజు శ్రీత్రిముఖ దుర్గాదేవి అమ్మవారు మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణంలో అర్చకులు వేదమంత్రాలతో చండీహోమం, కుంకుమపూజ నిర్వహించారు. సీఎస్‌పురంలోని పెద్దమ్మ అమ్మవారు మహిషాసురమర్దిని, చంద్రమౌళీశ్వర ఆలయంలో కామాక్షి అమ్మవారు శాకంబరీదేవిగా అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. హోమం, పూజల్లో ఆలయ ఈఓ నర్రా నారాయణరెడ్డి, చైర్మన్‌ సిద్దు రమణారెడ్డి పాల్గొని భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం ఏర్పాటుచేశారు.

కనిగిరి రూరల్: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు అమ్మవారు పలు రూపాల్లో దర్శనమిచ్చారు. నందనమారెళ్ల స్వామి దేవస్థానంలో అమ్మవారు దుర్గాదేవి అంకరణలో పూజలందుకున్నారు. ప్రధాన అర్చకులు రామకృష్ణ శర్మ పంతులు ఆధ్వర్యంలో చండీ హోమాలు, అభిషేకాలు జరిగాయి. వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు పూజలందుకున్నారు. శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్‌ స్వామి పర్యవేక్షణలో జరిగాయి. దొంతులమ్మ తల్లి గుడిలో, కనక దుర్గమ్మ కోవెలలో, సాయి బాబాగుడిలో, అంకాళలమ్మ దేవస్థానంలో, లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు జరిగాయి.

పీసీపల్లి: మండల పరిధిలోని పెదయిర్లపాడులో మల్లేశ్వర స్వామి దేవస్థానంలో దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం 8వ రోజు సందర్భంగా అమ్మవారి దుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ప్రాతఃకాలమునే ఆలయానికి చేరుకొని దుర్గమ్మ ప్రత్యేక కుంకుమ పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు పలుకూరి సుబ్బారావు వేదమంత్రాలతో భక్తులకు ఆశీర్వచనాలు అందజేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పామూరు: దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా 8వ రోజు ఆదివారం వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారు మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు రాయప్రోలు తుల సీనాథ్, రాఘవ సుమంత్, ఇందుశర్మలు వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి మూలవిరాట్‌కు అభిషేకం, శ్రీచక్రానికి కుంకుమఅర్చన నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు యేల్చూరి బాలకొండలరావు, గౌరవాధ్యక్షుడు విశ్వనాథుని మణికంఠ సత్యనారాయణ, శేగుక్రిష్ణయ్య, దరిశి మస్తాన్‌రావు, భక్తులు పాల్గొన్నారు.

దుర్గాదేవిగా వల్లూరమ్మ దర్శనం

టంగుటూరు: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వల్లూరమ్మ తల్లి ఆలయంలో అమ్మవారు ఆదివారం దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 4 వేల మందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్‌ కాలె శ్రీనివాసరావు, ఈఓ రమేష్‌ భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. పొందూరులో అమ్మవారు ధనలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. జమ్ములపాలెం, టంగుటూరు, కొణిజేడు గ్రామాల్లో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.

మర్రిపూడి: మండలంలోని కూచిపూడి, మర్రిపూడి, కెల్లంపల్లి, తంగెళ్ల గ్రామాలల్లోని శివాలయాల్లో పూజలు నిర్వహించారు. మర్రిపూడి శివాలయంలో పార్వతిదేవి అమ్మవారు మహిసాసురమర్దనిగా దర్శనమిచ్చారు.

జరుగుమల్లి: మండల పరిధిలోని కామేపల్లి పోలేరమ్మ ఆలయంలో అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఈఓ రావెళ్ళ శివశంకర్‌ ఏర్పాట్లను పర్యవేక్షించారు. కె.బిట్రగుంట దత్త సాయి మందిరంలో అమ్మవారు దుర్గాదేవి, నవదుర్గ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. జరుగుమల్లిలో నాగార్పమ్మ తల్లిని దుర్గాదేవిగా అలంకరించి పూజలు చేశారు.


పెదయిర్లపాడులో దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు


మహిషాసురమర్దిని అలంకరణలో వాసవీ మాత ఉత్సవమూర్తి


వల్లూరులో దుర్గాదేవిగా దర్శనమిస్తున్న వల్లూరమ్మ


పాందూరులో ధనలక్ష్మి అవతారంలో అమ్మవారు


మర్రిపూడిలో మహిసాసురమర్దనిగా పార్వతీదేవి


కామేపల్లిలో దుర్గాదేవిగా పోలేరమ్మ


కె.బిట్రగుంటలో నవదుర్గగా దుర్గాదేవి

సింహగర్జనను జయప్రదం చేయండి


వాల్‌ పోస్టర్‌ను విడుదల చేస్తున్న నూర్‌బాషా, దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘ నాయకులు

కనిగిరి రూరల్: ఏపీ నూర్‌ బాషా దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 29న గుంటూరులో జరిగే నూర్‌బాషా దూదేకుల ముస్లిం సింహ గర్జనను జయప్రదం చేయాలని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కె.పీర్‌ మహమ్మద్‌ అన్నారు. స్థానిక ఏబీ సూపర్‌ స్పెషాలిటీ క్లినిక్‌ ప్రాంగణంలో ఆదివారం నూర్‌బాషా దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘ సమావేశం ఎస్‌కే నాయబ్‌ రసూల్‌ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పీర్‌ మహమ్మద్‌మాట్లాడుతూ దూదేకుల, నూర్‌ బాషాల అభివృద్ధి సంక్షేమం గత 76 ఏళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న రీతిలో ఉందన్నారు. నూర్‌బాషాల అభివృద్ధికి తప్పనిసరిగా చట్ట సభల్లో ప్రాతినిధ్యం వహించాలన్నారు. రానున్న ఎన్నికల్లో నూర్‌బాషా ముస్లింలకు ప్రాధాన్యత కల్పిస్తూ రిజర్వేషన్లు ఇవ్వాలని, అసెంబ్లీ సీట్లు కేటాయించాలని డిమాండ్‌ చేశారు. గుంటూరులోని ఆంధ్ర ముస్లిం కాలేజీలో నిర్వహించే నూర్‌బాషా, దూదేకుల ముస్లిం సింహగర్జనకు కనిగిరి ప్రాంతంలోని అన్ని మండలాల నుంచి నూర్‌బాషా, దూదేకులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. తొలుత నూర్‌బాషా దూదేకుల ముస్లిం సింహగర్జన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు పి. మస్తాన్, బారాయిమామ్, ఎస్‌కే రసూల్, మౌలాలి, ఆర్‌ఎం ఎస్‌ మస్తాన్, బాల మదార్, సిద్దయ్య, చిన పాచ్చు, పెద్ద పాచ్చు, హుస్సేన్, ఇమామ్, ఖాశిం తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేయాలి


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న అశోక్‌బాబు, వైఎం ప్రసాద్‌రెడ్డి

- వైఎస్సార్‌ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి అశోక్‌బాబు
- చెరుకూరులో పెట్రోల్‌ బంక్‌ నిర్మాణానికి భూమిపూజ

పొన్నలూరు: గ్రామాల్లోని సహకార పరపతి సంఘాల అభివృద్ధి కోసం రైతులు అన్ని విధాలుగా కృషి చేయాలని వైఎస్సార్‌ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని చెరుకూరు గ్రామంలో సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో హెచ్‌పీ పెట్రోల్‌ బంక్‌ నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేశారు. అశోక్‌బాబు మాట్లాడుతూ.. సహకార బ్యాంకు నుంచి తీసుకున్న వ్యవసాయ రుణాలను రైతులు సకాలంలో చెల్లించి అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. పీడీసీసీ బ్యాంక్‌ చైర్మన్‌ వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో 93 సహకార పరపతి సంఘాలు ఉండగా వైవీపాలెం, పామూరు, చెరుకూరు గ్రామాల్లో పెట్రోల్‌ బంకుల ఏర్పాటుకు పనులు ప్రారంభించామన్నారు. అలాగే మరో ఏడు ప్రాంతాల్లో పెట్రోల్‌ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. హెచ్‌పీఎల్‌ కంపెనీ వారు రూ.1.50 కోట్లతో పెట్రోల్‌ బంక్‌ నిర్మిస్తారని, కమిషన్‌ రూపంలో సహకార సంఘాలకు ఆర్థిక వెసులబాటు కలుగుతుందన్నారు. కార్యక్రమంలో డీసీఓ పి.రాజశేఖర్, జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, చెరుకూరు, పొన్నలూరు పీఏసీఎస్‌ చైర్మన్లు గొర్రెపాటి మహేష్, గొల్లపూడి రవణయ్య, వైఎస్‌ ఎంపీపీ అనుమోలు శివయ్య, వైఎస్సార్‌ సీపీ మండల కన్వీనర్‌ పల్లపోలు బాలకోటిరెడ్డి, మండల మాజీ కన్వీనర్‌ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్‌ మండల కన్వీనర్‌ పిల్లి తిరుపతిరెడ్డి, సర్పంచ్‌ కాలే అయ్యన్న, సొసైటీ అధికారులు జంపన రాజేశ్వర రెడ్డి, ఎ.మృదుల, రైతులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మహానివేదన, గోపూజ


మహానివేదనతో ప్రదక్షిణోత్సవంలో పాల్గొన్న కమిటీ, భక్తులు

సీఎస్‌పురం (పామూరు): ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణ స్వామి ఆలయంలో ఆదివారం గోపూజ, మహానివేదన అర్చకుల వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపూజ నిర్వహించారు. వేకువజామున శ్రీనారాయణస్వామి విగ్రహమూర్తికి పంచామృతాభిషేకం, విశిష్ట పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామి గర్భాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం భజంత్రీల మేళతాళాల నడుమ ఆలయం చుట్టూ నైవేద్యంతో ప్రదక్షిణలు చేసి పొంగలిని స్వామికి నైవేద్యంగా సమర్పించారు. పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకోగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్‌ కొమ్మినేని చినఆదినారాయణ, కొమ్మినేని వెంకట్రావు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కోదండరామ ఆలయంలో బొమ్మల కొలువు


బొమ్మల కొలువులో సీతారాములు

సింగరాయకొండ: స్థానిక రైల్వేస్టేషన్‌ రోడ్డులోని కోదండరామస్వామి దేవస్థానంలో దసరా నవరాత్రుల్లో భాగంగా ఆదివారం సీతారాముల వారిని ప్రత్యేకంగా అలంకరించి దేవతలతో బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. కదంబ వనవాసిని, దశావతారాలు వంటివి ఏర్పాటు చేసి లలితా సహస్ర నామ పారాయణం, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. చెట్టు మహాలక్ష్మమ్మ దేవస్థానంలో అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన


భూమిపూజ చేస్తున్న హుసేన్‌రెడ్డి, ఎంపీటీసీ

పామూరు: అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లుగా రాష్ట్రంలో ధర్మపాలన సాగుతోందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పోలినేని శ్రీనివాసు అన్నారు. మండలంలోని బొట్లగూడూరు పంచాయతీ పరిదిలోని కొత్తపల్లె గ్రామంలో రూ.10 లక్షలతో వేయనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను ఆదివారం వారు భూమిపూజచేసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు సచివాలయ పరిధిలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రాముఖ్యత పనులుగా సీసీరోడ్లు, నీటి వసతి కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో త్వరలో ప్రాధాన్యతా క్రమంలో సీసీరోడ్ల నిర్మాణం చేపట్టి పూర్తిచేస్తామన్నారు. ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, ఉపసర్పంచ్‌ రవీంద్ర, పోలినేని మహేష్, ఆవుల రామక్రిష్ణ, కోనేటి క్రిష్ణ, నీరుకట్టు హరిబాబు, ఖాదర్‌బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, బాల క్రిష్ణ, పలువురు పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ట


వగ్గంపల్లెలో కోదండరామస్వామి మూలవిగ్రహమూర్తులు

పామూరు: మండలంలోని వగ్గంపల్లె ఎస్టీకాలనీలో టీటీడీ, శ్రీవాణి ట్రస్ట్‌ ద్వారా మంజూరైన రూ.10 లక్షలతో సమరసత సేవా ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో నిర్మించిన ఆలయంలో సీతా, రామ, లక్ష్మణ, హనుమంత విగ్రహ మూర్తుల ప్రతిష్టా మహోత్సవం ఆదివారం అర్చకులు వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు సత్యంశర్మ సీతా, రామ, లక్ష్మణ, హనుమంత విగ్రహమూర్తులకు విశిష్టపూజలు నిర్వహించి ప్రతిష్టగావించారు. అనంతరం స్వామివార్ల ఉత్సవమూర్తులకు శాంతికల్యాణం వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సాయంత్రం స్వామి ఉత్సవమూర్తులకు మంగళవాయిద్యాలు, మేళతాళాల నడుమ గ్రామోత్సవం కన్నులపండువగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌ఎస్‌ఎఫ్‌ జిల్లా కన్వీనర్‌ ఎస్‌వీ క్రిష్ణారావు, ఏనుగుల పద్మావతి, మండల సభ్యులు, ఆలయ ఇన్‌చార్జి బైరెడ్డి శంకర్‌రెడ్డి, ఎం గోవర్ధని, మడతల చిరంజీవి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, బి.వెంకటేశ్వరరెడ్డి, దారపనేని బాలచన్నయ్య, ఎ.రమణయ్య, అచ్యుతరావు, శ్రీనివాసులు, మాల్యాద్రి, నరసయ్య, ఎస్టీకాలనీవాసులు పాల్గొన్నారు.

స్నేహం.. అ'పూర్వ'ం

పొన్నలూరు: స్థానిక జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో 16 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలలో కలుసుకున్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాలతో సమ్మేళన కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. 2007–2008లో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు నాటి స్మృతులను గుర్తుచేసుకున్నారు. సుమారు 60 మంది పూర్వ విద్యార్థులు హాజరై తమకు చదువు చెప్పిన గురువులు ఎం.రాధాకృష్ణశర్మ, పి.వరలక్ష్మి, జీవీ శేషగిరిరావు, కేఎస్‌జే ప్రసాద్, ఆంజనేయమూర్తి, కె.సుబ్బారెడ్డి, ఎంవీ సత్యమూర్తి, కె.శ్రీనివాసరావుకు పాదాభివందనం చేశారు. గురువులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, గురువులు

బలవంత భూ సేకరణ నిలిపివేయాలి

గుడ్లూరు: మండలంలోని రావూరులో ప్రభుత్వం చేపట్టిన బలవంత భూ సేకరణను నిలిపివేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి నరశింగరావు డిమాండ్‌ చేశారు. గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం భూముల సేకరణకు వ్యతిరేకంగా సీఐటీయూ ఆధ్వర్యంలో రైతులు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరశింగరావు మాట్లాడుతూ రామాయపట్నం పోర్టుకు అనుబంధంగా పరిశ్రమలు ఏర్పాటుకు రైతులకు భూములు ఇవ్వడం ఇష్టంలేకపోయినా ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేయడానికి ప్రయత్నాలు చేయడం సబబు కాదన్నారు. పోర్టు నుంచి 20 కిలోమీటర్లు లోపు పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రావూరులో వెంటనే బలవంతపు భూసేకరణ నిలిపివేయాలన్నారు. సీఐటీయూ నాయకులు జి.వెంకటేశ్వర్లు, జీవీబీ కుమార్, గౌస్, పెంచలయ్య, రైతులు పాల్గొన్నారు.